క్లుప్తంగా

రూ.7లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు


కిడ్నీ బాధితుడి కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్ అందిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదపాడు: విజయరాయికి చెందిన వారణాసి సాంబశివరావు కిడ్నీ వ్యాధితో బాధపడుతుండటంతో తల్లి కిడ్నీని ప్లాంటేషన్ చేసేందుకు రూ.7లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్‌ను సాంబశివరావు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఏలూరు ఎంపీపీ పెనుమత్స శ్రీనివాసరాజు, సంబంగి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఈకేవైసీ నమోదు


దెందులూరు ఆర్‌బీకేలో ఈకేవైసీ నమోదు చేస్తున్న దృశ్యం

దెందులూరు: రైతులు త్వరితగతిన రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని దెందులూరు మండల వ్యవసాయ శాఖాధికారి గద్దె రమేష్ అన్నారు. మంగళవారం దెందులూరు ఆర్‌బీకేలో ఈకేవైసీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆర్‌బీకే సిబ్బందికి తగు సూచనలు చేశారు.

కొవ్వలిలో దీవెన పండగ


కొవ్వలిలో బేతేలు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

దెందులూరు: కొవ్వలి బేతేలు చర్చిలో దీవెన పండగ నిర్వహించారు. సీహెచ్ విలియమ్స్ ఆధ్వర్యంలో ఇతర ప్రాంతాల నుంచి భక్తులు దీవెన పండుగలో పాల్గొన్నారు. ప్రార్థనలు, ప్రత్యేక సువార్త సభ ఏర్పాటు చేశారు. అనంతరం సంగీతాలాపాన, అద్భుత వ్యాఖ్యలను భక్తులు పండుగలో చెప్పారు.

కల్నల్ సంతోష్‌బాబుకు ఘన నివాళి


దెందులూరు నర్సింగ్ కళాశాలలో కల్నల్ సంతోష్‌బాబుకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

దెందులూరు: తండ్రి ఆశయం కోసం సైన్యంలో చేరి లధక్‌లో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన కల్నల్ సంతోష్‌బాబును యువత స్ఫూర్తిగా తీసుకోవాలని నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. మంగళవారం దెందులూరు బీఆర్‌డీ నర్సింగ్ కళాశాలలో కల్నల్ సంతోష్‌బాబు జయంతిని నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైనా సైనికులను ఓడించే క్రమంలో లధక్ వద్ద జరిగిన యుద్ధంలో సంతోష్‌బాబు మృతి చెందారని విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు.

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన వంశీకృష్ణ


కుందేటి వంశీకృష్ణ

భీమడోలు: స్థానిక మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కుందేటి పవన్ తేజ నాగ వంశీకృష్ణ జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చాడని ప్రిన్సిపల్ యలమర్తి రవీంద్రకుమార్ తెలిపారు. మంగళవారం జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. పరీక్షల్లో వంశీకృష్ణ 300 మార్కులకు 270 సాధించి 99.8081085 పర్సంటైల్ సాధించాడన్నారు. వంశీకృష్ణ గణితం సబ్జెక్టులో 99.9196930, ఫిజిక్స్‌లో 97.5493677, కెమిస్ట్రీలో 99.8994049 పర్సంటైల్ సాధించాడన్నారు. సరాసరి పర్సంటైల్ 99.8081085 సాధించి ప్రతిభను చాటాడన్నారు. వంశీకృష్ణ తల్లిదండ్రులు కె.శ్రీనివాస్, తులసి ప్రభుత్వ ఉద్యోగులని తెలిపారు. వంశీకృష్ణకు జాతీయ స్థాయిలో మంచి పర్సంటైల్ రావడంతో ఉపాధ్యాయులు అభినందించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

భీమడోలు: ఎన్నికల కేంద్రాల వద్ద ఎన్నికల నియమ నిబంధనల మేరకు వసతులు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని ఎంపీడీవో టి.స్వర్ణలత, ఎస్సై వై.సుధాకర్ అన్నారు. గుండుగొలనులోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఎన్నికల బూత్‌లను మంగళవారం ఎంపీడీవో, ఎస్సైలు పరిశీలించారు.

వైఎస్సార్ జలకళ.. అన్నదాతలకు వరం

- వర్షాల కోసం ఎదురు చూడనవసరం లేదు
- నీటి ఎద్దడిని అధిగమించి జల సిరులు
- ఉచితంగా బోర్లతో పాటు విద్యుత్ కనెక్షన్లు, మోటార్లు మంజూరు


సానిగూడెంలో వైఎస్సార్ జలకళ పథకంలో బోరు వేస్తున్న దృశ్యం (ఫైల్)


వైఎస్సార్ జలకళలో బోరును రైతును ఫ్రాన్సిస్‌తో కలిసి ప్రారంభిస్తున్న సానిగూడెం సర్పంచ్ శనపల్లి విష్ణు (ఫైల్)

దెందులూరు: రాష్ట్ర ప్రభుత్వం మెట్ట పొలాల్లో సిరులు పంటలు పండేలా చర్యలు చేపట్టి రైతులందరికీ వెన్నుదన్నుగా నిలుస్తోంది. వర్షాలపై ఆధారపడిన రైతులకు వరుణుడి కోసం ఎదురుచూసే కష్టాలను తప్పించేందుకు ప్రభుత్వం వైఎస్సార్ జలకళ పథకాన్ని తెచ్చింది. దీంతో లక్షలాది రూపాయలు వెచ్చించి చిన్న, సన్న కారు రైతులు బోర్లు వేసుకునేలా చర్యలు చేపట్టి జల సిరులు కురిపిస్తోంది. బోర్లతో పాటు విద్యుత్ మోటార్లు, విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేస్తోంది. ఈ పథకంలో ఒక్కొక్క రైతుకు సుమారు రూ.4 లక్షల వరకు ప్రయోజనం చేకూరుతుంది.

రైతులకు వరం

వైఎస్సార్ జలకళ పథకం రైతులకు వరంగా మారింది. గ్రామాల్లో బోర్లకు వీఆర్వోల అనుమతి పొందాక గనుల శాఖాధికారులు తనిఖీ చేస్తారు. తదనంతరం డ్వామా ఏపీడీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా పనులు జరుగుతున్నాయి. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా భూగర్భ జలాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో బోర్లు విజయవంతంగా పనిచేస్తూ రైతులకు అక్కరకు వస్తున్నాయి.

ఉచితంగా విద్యుత్ కనెక్షన్

వైఎస్సార్ జలకళలో భాగంగా తవ్వని వ్యవసాయ బోర్లకు కూడా ఉచితంగా విద్యుత్ కనెక్షన్ కల్పిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు తగు చర్యలు చేపట్టారు. రైతులు విద్యుత్ కనెక్షన్ అనుమతుల కోసం దరఖాస్తు చేసి అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది.

నాడు– నేడు

గత ప్రభుత్వ హయాంలో టీడీపీ అనుచరుల పొలాల్లో మాత్రమే బోర్లు వేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా రైతులకు బోర్లు మంజూరు చేశారు. బోరు తవ్వకం మొదలు పొలంలో నీరు పారించే వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటోంది. విద్యుత్ కనెక్షన్లతో పాటు మోటార్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. నియోజకవర్గంలో మొత్తం 233 బోర్లు రైతులు వైఎస్సార్ జలకళ పథకంలో వేయించుకున్నారు.

నియోజకవర్గంలో వివరాలు	బోర్ల సంఖ్య
దెందులూరు మండలంలో	140
పెదవేగి మండలంలో	65
పెదపాడు మండలంలో	28

వ్యవసాయానికి పెద్ద పీట



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయన తండ్రి వైఎస్సార్ బాటలో పయనిస్తున్నారు. వ్యవసాయానికి పెద్దపీట వేశారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయిస్తున్నారు. తండ్రి మాదిరిగానే రైతుల అభివృద్ధి, వ్యవసాయాభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ రైతులందరీ భవిష్యత్తు, భద్రత కోసం సేవలందిస్తున్నారు.

– కొఠారు అబ్బయ్యచౌదరి, ఎమ్మెల్యే, దెందులూరు

జగనన్న ఇచ్చిన వరం



నా పొలంలో బోరు వేసుకోవాలని చాలాసార్లు అనుకున్నా. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సాధ్య పడలేదు. పొలం ఉండి కూడా సాగు చేయలేని పరిస్థితి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాకు వరంలా వైఎస్సార్ జలకళ పథకం అమలు చేస్తున్నారు. బోరు వేయడంతో పాటు మోటారు, విద్యుత్ కనెక్షన్లు ఉచితంగా ఇచ్చారు.

– మాగంటి నాగరాజు, రైతు, దెందులూరు

పేద రైతులందరికీ ఎంతో మేలు



పేదలందరికీ వైఎస్సార్ జలకళ పథకంలో ఉచిత బోరువేయడం, విద్యుత్ మోటారు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో ఎంతో మేలు జరుగుతోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా పేద రైతుల కుటుంబాలకు భద్రత లభించింది. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. బోరు ఆధారంగా పంటలు సాగు చేసుకుంటున్నాం.

– కూరంశెట్టి సత్యనారాయణ, రైతు, దెందులూరు

ఏపీటీఎఫ్ పెదవేగి మండల శాఖ ఎన్నిక

పెదవేగి : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పెదవేగి మండల అధ్యక్షుడిగా ఎంవీ కృష్ణారావు ఏకగ్రీవంగా ఎంపికయ్యారని ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు తాళ్ళూరి రామారావు చెప్పారు. ఏపీటీఎఫ్ స్థానిక సంఘ కార్యాలయంలో పెదవేగి మండల శాఖ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. మండల శాఖ గౌరవాధ్యక్షుడిగా వీరంకి శ్రీనివాస్, మండల అధ్యక్షుడిగా ఎంవీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా డీ బాలాంజనేయులు, ఉపాధ్యక్షుడిగా ఎండీవీ ప్రసాద్, చెన్నమ్మ కార్యదర్శులుగా కొలకలూరి శ్రీనివాస్, కె కిరణ్మయి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా మేకా రంగమ్మ, కార్యవర్గ సభ్యులుగా హెచ్‌ఎం శ్రీదేవి, ఎస్ సీహెచ్ శ్రీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బీఏ సాల్మన్‌రాజు, ఎన్నికల పరిశీలకుడిగా జిల్లా అధ్యక్షుడు తాళ్ళూరి రామారావు, ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బీ రెడ్డిదొర వ్యవహరించారు.

జగనన్న కాలనీలో గృహప్రవేశం

దెందులూరు: చల్లచింతలపూడిలో వైఎస్సార్ జగనన్న కాలనీలో నవరత్నాలు పేదలందరికీ పథకంలో గృహనిర్మాణాలు వేగంగా పూర్తవుతున్నాయి. కాలనీలో ఈడా మణికంఠ గృహప్రవేశం కార్యక్రమం మంగళవారం జరిగింది. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ ఇంటి యజమానితో కలిసి గృహప్రవేశం చేశారు. దంపతులకు నూతన వస్త్రాలు, చెక్కును నాని అందజేశారు. శ్రీరామవరంలో ఇటీవల ప్రమాదానికి గురైన వైఎస్సార్ సీపీ కార్యకర్తలను కామిరెడ్డి నాని తదితరులు పరామర్శించి ఆర్థిక సాయం చేశారు.

రాజన్న ఆశయ సాధనకు సీఎం జగన్ కృషి


వైఎస్సార్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదపాడు: పేదలకు అండగా ఉంటూ రాజన్న ఆశయ సాధనకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలంలోని తోటగూడెంలో మంగళవారం ప్రజాశీర్వాద యాత్ర అనంతరం ఎంపీటీసీ అక్కినేని గోపీచంద్ర దుర్గాప్రసాద్ (గోపి) ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పాల్గొని ప్రసంగించారు. విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేసి అన్ని వర్గాల ప్రజలకు సేవలందించిన మహానీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి కొనియాడారు. తొలుత రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావుతో కలిసి వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. సంక్షేమ పాలన కొనసాగేందుకు మరలా ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపించుకోవాల్సిన అవసరముందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా ఉపాధ్యక్షుడు మేకా లక్ష్మణరావు, విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్‌చౌదరి, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, ఏలూరు ఎంపీపీ పెనుమత్స శ్రీనివాసరాజు, సర్పంచ్ ఏనుగ అబ్రహం పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ మాజీ సర్పంచ్ గరికపాటి పాండురంగరావు, రాజుపేట సర్పంచ్ తొండురు క్రాంతికుమార్, ముక్కు సత్యన్నారాయణ, సంబంగి శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ కత్తుల ప్రేమావతి, బత్తుల ఏసురాజు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలుగా అప్‌గ్రేడ్‌పై హర్షం

పెదవేగి/దెందులూరు : దెందులూరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేసి, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన బడుగు బలహీన వర్గాల కుటుంబాల విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి ప్రజలు జేజేలు పలుకుతున్నారు. మంగళవారం పెదవేగి మండలం కొండలరావుపాలెం ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ నాణ్యమైన విద్యనందించి విద్యార్థుల్లోని నైపుణ్యతకు పదును పెట్టి వారు ప్రపంచస్థాయిలో పోటీ పడేవిధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొఠారు అన్నారు. దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దెందులూరు మండలం కొవ్వలి జెడ్పీ ఉన్నత పాఠశాలలను హైస్కూల్ ప్లస్‌గా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసిందని ఆయన ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి చొరవతోనే ఇది సాధ్యపడిందని పలువురు నాయకులు ప్రశంసించారు. నియోజకవర్గంలో రెండు పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ధన్యవాదాలు తెలిపారు.

ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీ

పెదవేగి : ఓరల్, మాక్సిల్లో ఫేషియల్ సర్జన్స్ డేను పురస్కరించుకుని వారం రోజులుగా సెయింట్ జోసెఫ్ దంత కళాశాల్లో నోరు, దవడ శస్త్రచికిత్స విభాగాలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం కళాశాల విద్యార్థులతో కలిసి అధ్యాపకులు శనివారపు పేట నుంచి దంత కళాశాల వరకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల్లో నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ మోజెస్, ప్రిన్సిపాల్ ఎన్ స్లీవరాజు, ఓఎంఎఫ్ఎస్ విభాగ హెచ్ఓడీ డాక్టర్ వంశీకృష్ణ రెడ్డి, డాక్టర్ రవిరాజ కుమార్, వైద్య బృందం, డాక్టర్లు కె శ్రీకాంత్, ప్రవీణ్‌కుమార్, గౌతమ్, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఎలక్ట్రానిక్ పరికరాల అందజేత

గణపవరం: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా తన లాభాల్లో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు, విద్యాభివృద్ధికి వినియోగిస్తున్నట్లు ఆ బ్యాంకు రీజనల్ మేనేజర్ సీహెచ్ రంగాచార్యులు అన్నారు. మంగళవారం గణపవరం మండలం పిప్పర ఎస్‌బీఐ ఆధ్వర్యంలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రానికి రూ.లక్ష విలువైన టీవీ, వాటర్ ప్యూరిఫైర్, ట్యాబ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు బీఎం ప్రవీణ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్ జి.రాజు,హెచ్‌ఆర్ మేనేజర్ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షురాలు నీతిపూడి వీరమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దుర్గాభవాని, వైఎస్సార్ సీపీ నాయకుడు ఐఎస్‌రాజు పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పు

- సీఎం జగన్ పాలనలోనే పాఠశాలల అభివృద్ధి
- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- వసంతవాడలో ప్రజా ఆశీర్వాద యాత్ర


పెదపాడు మండలంలోని వసంతవాడలో ప్రజా ఆశీర్వాద యాత్రలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్థికంగా వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు దెందులూరు నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా మారుస్తామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని వసంతవాడలో ప్రజా ఆశీర్వాద యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రజలకు అభివాదం చేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేకుందు కృషి చేస్తున్నారు. అడుగఅడుగునా స్థానికులు అబ్బయ్యచౌదరికి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. వసంవాడలో రూ.3 లక్షల వ్యయంతో నిర్మించిన మంచినీటి బోర్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెదపాడు మండలం కలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్లస్–2 స్థాయికి అప్‌గ్రేడ్ చేశారన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా వారిని తీర్చిదిద్దేందు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. విద్యావ్యవస్థలో పెనుమార్పులు తీసుకువస్తూ నూతన వరవడిని సృష్టిస్తూ ఎన్నడూ లేని విధంగా పాఠశాలలో రూపు రేఖలను మార్చివేయడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పాఠశాలతో పాటు కళాశాలలను కూడా నాడు–నేడు పథకంలో అభివృద్ధి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన బడి నాడు–నేడు ఫేజ్–1లో 19.2 లక్షల నిధులతో ఆధునీకరించిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యన్నారాయణ, ఎంపీటీసీ కలపాల ఆదిలక్ష్మి, సర్పంచ్ చింతల రమాభారతి, స్థానిక నాయకులు గొంగాడ వెంకట్రావు, ఏలూరు ఎంపీపీ పెనుమత్స శ్రీనివాసరాజు, సంబంగి శ్రావణ్‌కుమార్, ముక్కు సత్యన్నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల ఆనంద్, ఉప సర్పంచ్ ఫణీంద్ర, స్థానిక నాయకులు తుమ్మల గోపాల కృష్ణ, గంగాడ వెంకట్రావు, అయూబ్‌ఖాన్, విజయరాజు పాల్గొన్నారు.


వసంతవాడలో ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పేద విద్యార్థుల అభ్యున్నతికి సీఎం జగన్ మరో వరం

- పెదవేగి, కొవ్వలి ఉన్నత పాఠశాలల్లో జూనియర్ కళాశాల ఏర్పాటు
- సీఎం, విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం


పెదవేగి: ఉన్నత పాఠశాల్లో కేక్ కట్ చేస్తున్న కొఠారు రామచంద్రరావు తదితరులు


దెందులూరు: కొవ్వలి ఉన్నత పాఠశాలలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

పెదవేగి : గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకు వేశారని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత కొఠారు రామచంద్రరావు అన్నారు. దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఇంటర్ విద్యకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు పెదవేగి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎంపీపీ తాతా రమ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి కొఠారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా పాఠశాల ఆవరణలోని సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కొఠారు మాట్లాడుతూ పెదవేగిలో జూనియర్ కళాశాల కావాలని పిల్లలందరికీ అందుబాటులో ఉంటుందని పార్టీలకు అతీతంగా అందరూ అడిగారని చెప్పారు. నేడు దానిని సాధించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సీహెచ్ బుద్ధవాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ మేక లక్ష్మణరావు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొవ్వలి ఉన్నత పాఠశాలలో సంబరాలు

దెందులూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప సంస్కరణవాదని, గ్రామ శివారు ప్రాంతాల్లో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం జూనియర్ కళాశాలలు మంజూరు చేయటం స్ఫూర్తిదాయకమని దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ అన్నారు. మంగళవారం కొవ్వలి ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కొవ్వలి సర్పంచ్ ఇంటేటి మధులతా గంగాధర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాటిసుధాకర్, సర్పంచ్ మధులత, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, నాగభూషణం, గొల్ల వీరాస్వామి, హెచ్‌ఎం శర్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొవ్వలి ఉన్నత పాఠశాలకు సకల సౌకర్యాలు కల్పించిన దాత వెలమాటి కుటుంబాన్ని అభినందించారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా పథకాల అమలు


గుండుగొలనులో జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, డ్వాక్రా సంఘాల మహిళలు

భీమడోలు: మహిళా సాధికారతే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గుండుగొలనులో రైతు సహకార వేదికలో మంగళవారం వైఎస్సార్ ఆసరా సంబరాల్లో భాగంగా గుండుగొలను, లక్ష్మీపురం, కోరుకల్లు గ్రామాల్లోని డ్వాక్రా అక్కాచెల్లెమ్మలకు మెగా చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే వాసుబాబు వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. డ్వాక్రా సంఘాల మహిళలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సర్పంచ్ కూర్మా లక్ష్మీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ చంద్రబాబు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని చెప్పి మోసం చేశారని, సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆ సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో నాలుగు విడతలుగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.26వేల కోట్లను జమ చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలు, ఎల్లోమీడియాకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గుండుగొలనులో వెయ్యి మందికి ఇళ్ల పట్టాలను అందించి సొంతింటి కలను నెరవేర్చామన్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో సబ్‌స్టేషన్ నిర్మించి లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించామన్నారు. కొన్ని నెలల్లో గోదావరి కాలువపై వంతెన నిర్మాణం పూర్తవుతుందన్నారు. గ్రామంలో రూ.90 కోట్లతో అభివృద్ధి పనులు చేసామన్నారు. 328 గ్రూపులకు రూ.2.84కోట్ల చెక్కును వారికి అందజేసారు. ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట రంగ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, సొసైటీ అధ్యక్షుడు నంద్యాల సుబ్బరాజు, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, లక్ష్మీపురం సర్పంచ్ దండు శ్రీనివాసవర్మ, ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, జిల్లా నాయకులు చిలు వూరి సత్యనారాయణరాజు, తుమ్మగుంట రంగా, వగ్వాల అచ్యుతరామారావు, ఎంపీటీసీలు సత్తా నాగిని, నాగసబోయిన వెంకటేశ్వమ్మ, తోటకూర రామలింగరాజు, గంటా శ్రీను, పొల్నాటి శ్రీను, మద్రాపు నాగేంద్రబాబు, కోడూరపాడు, దుద్దేపూడి సర్పంచులు మానుకొండ నాగేశ్వరరావు, నీలం శ్రీనివాసరావు, గొటికల మురళీ, నల్ల శ్రీను,దాట్ల సుబ్బరాజు, వేములమంద రామరాజు, రామిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

గణపవరం: ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఈనెల 14న బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు గణపవరం మండలం పిప్పరలో 4వ విడత ఆసరా పథకం చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని క్యాంపు కార్యాలయం ప్రతినిధి తెలిపారు.